

# రుధిర సంగ్రామం

## — పొత్తూరు రాజేంద్ర ప్రసాద్‌వర్మ



వాస్తవంగా జరిగిన పద్మనాభ యుద్ధంలో సంఘటనలు, చార్రితక అంశాలను క్రోడీకరించి ఆనాటి రాజకీయ సాంఘిక నేపథ్యాలను ఆధారంగా చేసుకుని సంఘటనలను అల్లుకుని రాసిన చార్రితక నవల. వ్యక్తులు ప్రదేశాలు సన్నివేశాలను కథారూపంలో తయారు చేయడం జరిగింది. యుద్ధం జరగడం వెనుక కారణాలను వివరించడానికి కథారూపంలో విస్తరించడం వల్ల పాఠకులు సులభంగా చదువుకోవడమే కాకుండా చర్రితలో మరుగున పడిపోతున్న క్షత్రియుల పోరాట పటిమకు, పౌరుషానికి, బ్రిటిష్‌వారి సార్వభౌమత్వాన్ని ధిక్కరించి, ఎదిరించి నిలిచి వీరోచితపోరాటం చేసినవారి స్ఫూర్తిని తెలియజేయడానికి నవలారూపంలో రాసిన చార్రితక సంఘటనల మాలిక ఈ రుధిర సంగ్రామం.

పరాయిపాలకుల దాస్య శృంఖలాలను తెంచుకోవాలని ప్రాణాలొడ్డి పోరాటాలు చేసిన ఎంతోమంది వీరులు ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్నారు. బ్రిటిష్‌వారి దాష్టీకాలను ఎదుర్కోవడానికి వీరోచితమైన యుద్ధం చేసి అసువులు బాసిన ఎంతోమంది వీరాధివీరుల్లో చిన విజయరామరాజు ఒకరు. విజయనగర సంస్థానానికి చెందిన ఈయన ఉత్తరాంధ్ర జిల్లాలో సామంతరాజుల్ని కూడగట్టుకుని బ్రిటిష్ వారిపై ఆ794లో చేసిన పోరాటం స్వాతంత్ర్యోద్యమ చర్రితలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ యుద్ధంలో ఎంతోమంది బ్రిటిష్‌వారు చనిపోయారు. బ్రిటిష్ సైనికులు తుపాకులతో చేసిన పోరాటానికి వీరావేశంతో వచ్చిన వీరాధివీరులైన రాజుల చేతిలో చిక్కి విగతజీవులయ్యారు. తెలుగుజాతి ఆత్మాభిమానాన్ని నిలబెట్టడానికి, తెలుగుతేజాన్ని నిరూపించడానికి, బానిసబతుకుల్ని ఎదిరించాలన్న రాజుల పౌరుషాన్ని చూపించడానికి. పరాయి పాలకుల పీడను విరగడ చేయడానికి తెలుగువారి దాస్యశృంఖలాలు తొలగించడానికి చేసిన పోరాటం పద్మనాభయుద్ధంగా చర్రితలో నిలిచిపోయింది.

భారతదేశంలో ఎన్నో ప్రాంతాల్లో ఎంతోమంది వీరులు పోరాటాలు చేశారు. ఈ దేశం మాది మీరు మీ దేశం పొండని తిరుగుబాట్లకు పాల్పడ్డారు. బ్రిటిష్‌వారిని ఎదిరించి దేశభక్తులుగా నిలిచారు. ఇతర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల వీరగాథలు చర్రితలో నిక్షిప్తం అయ్యాయి. అయితే విజయనగర రాజులు వీరోచిత పోరాట చర్రిత పద్మనాభ యుద్ధానికి ఉంది. ఇతర ప్రాంతాలలో జరిగిన పోరాటాలతో పోలిస్తే విభిన్నమైన ఈ యుద్ధ చర్రిత దాని నేపథ్యం చాలావరకు అజ్ఞాతంగానే ఉండిపోయింది. విశాఖ మాన్యుయేల్‌లో లార్డు కార్మికేల్ మాత్రం ఈ యుద్ధంలో చనిపోయిన వీరుల వివరాలను నిక్షిప్తం చేశారు. ఈ పద్మనాభ యుద్ధాన్ని స్కాట్లాండులో జరిగిన లాడెన్ సంఘటనతో చర్రితకారులు పోలుస్తుంటారు. ఆ794లో జరిగిన ఈ యుద్ధం దాని చార్రితక నేపథ్యంతో రాసిన నవల.

*(గతసంచికతరువాయి)*

**అస్తవ్యస్థంగా విజయనగరం సంస్థానం**

చిన విజయరామరాజు పరిపాలనా దక్షుడు కాకపోవడం ప్రతిదానికి దివాన్‌పై ఆధారపడటం, సామంతరాజుల పట్ల దివాన్ వైఖరి అభ్యంతరకరంగా ఉండటం వంటి కారణాల వల్ల విజయనగరం సంస్థానంలో అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజు మంచితనాన్ని అసమర్ధతను చేతగానితనంగా కొంతమంది భావించడం వల్ల ఇబ్బందులు తలెత్తాయి. వీటిని అధిగమించడానికి కానీ సవరించడానికి కానీ వీలులేకుండా అయిపోయిన వాతావరణం నెలకొంది.

ఆ సమయంలో చంద్రయ్యమ్మ విశ్రాంతి కోసం 1761లో గజపతి నగరం సమీపంలో దేవుపల్లి కోటకు వచ్చి కొద్దిరోజులు ఉన్నారు. ఆ సమయంలో ఆమె హఠాత్తుగా చనిపోయారు. ఆమెపై విషప్రయోగం జరిగిందని హత్యాయత్నం జరిగిందని వదంతులు వ్యాపించాయి. ఏమి జరిగిందన్న విషయం వివాదాస్పదంగా అయిపోయింది.

అంతవరకు విజయనగర సంస్థానంలో విజయరామరాజు తీసుకున్న ఎటువంటి నిర్ణయాలన్నా వాటి వెనుక చంద్రయ్యమ్మ ఉండేదన్న నమ్మకం చాలామందిలో ఉండేది. ఆమె చనిపోవడంతో రాజ్యంలో తీసుకునే ఎటువంటి నిర్ణయాలకైనా రాజే బాధ్యత వహించవలసిన పరిస్థితులు తలెత్తాయి.

అప్పటి నుంచి సంస్థానంలో దివాన్‌గా ఉన్న సీతారామరాజు ఏమి చేసినా అడిగే పెద్ద దిక్కు లేకుండా అయిపోయింది.

అప్పటివరకు సామంతరాజులు చాలామందిలో ఏర్పడిన అసంతృప్తి పెరిగిందే తప్ప తగ్గే పరిస్థితులు కనిపించలేదు. చిన విజయరామరాజుకు సానుభూతి పరులుగా ఉన్నవారు కొంతమంది అతని పరిస్థితిని చూసి జాలిపడేవారు. ఇదే వాతావరణం కొంతకాలం కొనసాగినట్లయితే రాజ్యంలో తీవ్రమైన సంక్షోభ పరిస్థితులు ఏర్పడతాయని ఆందోళన చెందేవారు.

విజయరామరాజుకు తన రాజ్యంలో ఏర్పడిన పరిస్థితుల్ని అంచనా వేయడానికి సరిపడే వయస్సు లేదు. అనుభవం అసలు లేదు. అతనికి సలహాలు అందించేవారు దివాణంలో ఎవరూ లేరు. ఉన్నవారు దివాన్ మనుషులే తప్ప మరొకరు కనిపించడంలేదు. ఎవరైనా దివాణంలో అతనికి సన్నిహితంగా ఉన్నవారు ఏ విషయమైనా చెబితే అది నేరుగా దివాన్ సీతారామరాజు దృష్టికి వెళ్ళిపోయేది. ఫలితంగా ఆ మాటలు చెప్పిన వ్యక్తి దివాన్ దృష్టిలో అంటరానివాడుగా ముద్రపడి రాజుకు దూరమైపోవడం జరిగేది. ఈ విధంగా విజయనగరం సంస్థానంలో ఎంతోమంది చిన విజయరామరాజు మనసుకు దగ్గర అవుదామని ప్రయత్నించి అతనికి అందనంతదూరం అయిపోయారు. అందువల్ల అటువంటి ధైర్యం చేయడానికి కూడా ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు.

చిన్న రాజ్యాలను పరిపాలించేవారు సామంతరాజ్యాలకు చెందినవారు చాలామంది ఇది అవకాశంగా తీసుకుని బ్రిటిష్ వారికి సన్నిహితం అయిపోయి వారితో తమకు కావల్సిన పనులను చేయించుకునేవారు. అటువంటివారు అనేకమంది రాజులు దివాన్ కారణంగా విజయనగరం సంస్థానానికి దూరం అయిపోయారు. చాలామంది పన్నులు ఇతర శిస్తులను చెల్లించకుండా విజయనగరానికి బకాయిదారులుగా మారిపోయారు.

రాజ్యంలో ఉంటున్న ప్రజలు, రాజాస్థానానికి చెందిన భూములను సాగు చేసుకుంటున్నవారు రాజుగారు నిర్ణయించిన పన్నులను ఖజానాకు ఎప్పటికప్పుడు జమ చేయాలి. వచ్చినదాంట్లో కొంత వారి సొంతానికి వినియోగించుకోవాలి. ఇది రాజుగారి విచక్షణపై ఆధారపడి ఉంటుంది. ఇటువంటి రైతులు చాలామంది విజయనగరం సంస్థానంతో సంబంధాలు కలిగిన వారు ఉన్నారు. మిగిలినవారిలో కొంతమంది సామంతరాజుల ఆధీనంలో ఉన్నారు. విజయనగరం సంస్థానానికి చిన్న సామంతరాజులకు మధ్య విభేదాలు ఉండటం చాలా విషయాల్లో పొసగక పోవడం వల్ల ఈ ప్రభావం ఖజానాపై పడింది. సంస్థానానికి రావల్సిన ఆదాయం రాకుండా అయిపోయింది.

ఆరు నెలలకు ఒకసారి చెల్లించవలసిన పన్నులు ఇతర శిస్తులను సకాలంలో చెల్లించడానికి రైతులు ముందుకు వచ్చేవారు కాదు. కొంతమంది అయితే పూర్తిగా పన్నులను ఎగవేతకు పాల్పడి తప్పించుకుని తిరిగేవారు కాదు. కొంతమంది అయితే పూర్తిగా పన్నులను ఎగవేతకు పాల్పడి తప్పించుకుని తిరిగేవారు. రైతులు చాలామంది అయితే పూర్తిగా పన్నులను ఎగవేతకు పాల్పడి తప్పించుకుని తిరిగేవారు. రైతులు చాలామంది సామంతరాజుల ఆధీనంలోనే ఉండటం వారికి విజయనగర సంస్థానంతో నేరుగా సంబంధాలు లేకపోవడం వల్ల ఆదాయం వచ్చే మార్గాలు సన్నగిల్లాయి.

ఇందుకు అనుగుణంగా ఆదాయాలను పెంచుకునే వ్యూహాలను తయారు చేయాలని వారు నిర్ణయాన్ని తీసుకున్నారు. అప్పటికే దివాన్ వల్ల విసిగిపోయి ఉన్న ప్రజలనుంచి కూడా ఇందుకు సంబంధించి వ్యతిరేకత కానీ తిరుగుబాటు కానీ వచ్చే అవకాశం లేదని వారు నిర్ధారణకు వచ్చారు.

దివాన్ దుందుడుకు ఆలోచనలు అతను ఇతరుల పట్ల తీసుకుంటున్న నిర్ణయాల వల్ల చాలామందిలో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. చిన విజయరామరాజుకు బ్రిటిష్‌వారిపై పీకల వరకు అక్కసు ఉండేది. అయితే ఆ అక్కసుని ఎలాగైనా వెలిబుచ్చాలని ప్రయత్నాలు చేసేవారు. దివాన్ సీతారామరాజు అతని ఆవేశానికి తోడు అయ్యే విధంగా తన వైఖరిని చూపించేవాడు.

ఫలితంగా విజయనగరం సంస్థానాధీశునిగా ఉన్న చిన విజయరామరాజు దివాణంలో కొంతమంది ముఖ్యులకు, వివిధ ప్రాంతాలలో సామాజిక దృక్పధం కలిగిన వారికి వ్యతిరేకుడు అయిపోవడమే కాకుండా సామంతరాజులలో కూడా ఉన్న అసంతృప్తికి ఆజ్యం పోసిన వ్యక్తిగా మిగిలిపోయాడు. రాజు మీద ప్రత్యక్షంగా వ్యతిరేకత లేకపోయినా దివాన్ చర్యలు కారణంగా విసిగిపోయిన అనేకమంది రాజుని కూడా వ్యతిరేకించడానికి వెనుకాడకుండా అనేక చర్యలకు పాల్పడ్డారు. బ్రిటిష్ వారు కోరుకున్నది కూడా ఇటువంటి వాతావరణమే.

సరిగ్గా విజయనగరం సంస్థానంలో కూడా అటువంటి పరిస్థితులే ఏర్పడ్డాయి. అది బ్రిటిష్ అధికారులకు అవకాశంగా లభించింది. రాజుపై తాము ఎటువంటి చర్యలు తీసుకున్నా వ్యతిరేకించడానికి దివాన్ సిద్ధంగా లేడు. ఒకవేళ దివాన్ వ్యతిరేకించినా అతనిని వ్యతిరేకిస్తున్న చాలామంది సామంతరాజులు బ్రిటిష్ వారికి అండగా నిలబడతారన్న నమ్మకం వారికి కలిగింది.

ఈ విషయం గురించి విశాఖ జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి ఒక నివేదికను పంపించారు. ఆ నివేదికలో విజయనగరం సంస్థానంలో చాలామంది అసంతృప్తితో ఉన్నారని, రాజుకు గాని రాజ్యంలో దివాన్‌కి గాని వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్నా ఎవరూ వ్యతిరేకించరని పైపెచ్చు సంతోషపడతారని దాని సారాంశం.

ఆ నివేదిక పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

భారతదేశంలో అప్పటికే అనేక చిన్న సంస్థానాలు బ్రిటిష్ అధికారులకు తొత్తులుగా మారాయి. వారి అడుగులకు మడుగులు ఒత్తే మాదిరిగా తయారయ్యాయి. పెద్ద సామ్రాజ్యంగా ఉన్న విజయనగరం విషయంలో అంతవరకు ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేకపోయిన బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ చర్యలవల్ల ముందంజ వేయడానికి అవకాశం ఏర్పడింది.

రాజ్యాన్ని కబళించడానికి దానిని తమ అధీనంలోకి తీసుకుని రావడానికి ముందుగా దానిని తమ పరిపాలనకు అనుగుణంగా ప్రవర్తించేలా చేయడానికి సర్క్యూట్ కమిటీ ఒప్పందాలకు కట్టుబడేలా చేయాలన్నది వారి ఆలోచన ఆ విధంగా చేసినట్లయితే తర్వాత క్రమక్రమంగా తమ సామ్రాజ్యపు మర్రివృక్షం నీడలోనికి విజయనగర సంస్థానాన్ని తీసుకుని రావడం పెద్ద కష్టం కాదని వారు భావించారు.

ఫలితంగా విజయనగరం సంస్థానంలో సర్క్యూట్ కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి మొట్టమొదటి ఆలోచనకు కార్యరూపం తీసుకుని వచ్చారు.

*విజయనగరం సంస్థానంలో విశాఖ జిల్లా కలెక్టరు*

విశాఖ కలెక్టరు కార్యాలయం

ఉదయం పది గంటలు అయింది.

కార్యాలయంలో హడావుడి ప్రారంభం అయింది. చాలామంది కలెక్టరు దొరగారికి అర్జీలను ఇవ్వడానికి వచ్చారు. డఫేదార్ వారి నుంచి వినతులను స్వీకరించడానికి అన్ని ఏర్పాట్లు చేశాడు. వచ్చిన వారికి వరుసలో నిల్చోమని చెప్పి సర్దుబాటు చేస్తున్నాడు.

విశాఖ జిల్లాలో విజయనగరం పెద్ద పట్టణం.

కలెక్టరు ఆధ్వర్యంలో ఉన్న ఆ సంస్థానం వ్యవహారాలు చూడటానికి ప్రత్యేకమైన విభాగం కూడా కలెక్టరు కార్యాలయంలో పని చేస్తోంది.

ఇంతలో కలెక్టరు గబగబా వచ్చి తన గదిలోకి వెళ్ళిపోయారు.

అతని వెనుకన ఇద్దరు గుమస్తాలు కూడా వెళ్ళారు.

కలెక్టరు వచ్చారు తమ వినతులు తీసుకుంటారని వచ్చిన రైతులు అతని గది ముందుకు వచ్చారు. గుంపులుగా ఉన్న వారికి డఫేదారు సర్దుబాటు చేసి "దొరవారు ఇప్పుడే వచ్చారు. మరి కాసేపు కూర్చోండి" అని వచ్చిన వారిని సర్దుబాటు చేశాడు.

అయితే కలెక్టరు దొర ఎంతసేపటికీ బైటికి రాలేదు.

కార్యాలయంలో వివిధ విభాగాల నుంచి కొంతమంది సిబ్బంది కాగితాల కట్టలు పట్టుకుని లోపలికి వెళుతున్నారు. వస్తున్నారు. కానీ కలెక్టరు దొర నుంచి వచ్చిన వారిని వినతులు పట్టుకుని లోపలికి వెళుతున్నారు. వస్తున్నారు. కానీ కలెక్టరు దొర నుంచి వచ్చిన వారిని వినతులు పట్టుకుని లోపలికి రమ్మని పిలుపు మాత్రం రావడం లేదు. రెండు సార్లు డఫేదారు లోపలికి తొంగి చూసి వచ్చాడు.

"కాగితం తీసుకుంటారా అసలు" విసిగిపోయిన ఓ వృద్ధుడు కాస్త కోపంగా అడిగాడు. డఫేదారు ఏమీ సమాధానం చెప్పలేదు. ఈ లోపు వచ్చిన పాతికమందిలో గుసగుసలు మొదలయ్యాయి.

"నిశ్శబ్దం... నిశ్శబ్దం" అని నెమ్మదిగా చెప్పి "దొరగారు విజయనగరం దివాణం కాగితాలు చూస్తున్నారు. అవి అయిన తర్వాత మీ దగ్గర కాగితాలు తీసుకుంటారు. అంతవరకు ఓపిక పట్టండి" అని శాంత పరిచాడు.

అయితే మరో పదినిమిషాల్లో కలెక్టరు గదిలోంచి తెల్లదొర బైటికి వచ్చాడు. లావుగా ఎత్తుగా ఉన్నాడు. కలెక్టరు కింద పని చేసే గుమస్తా అధికారి కాబోలునని అందరూ పాలోమని లేచి అతని దగ్గరికి వెళ్ళడానికి ముందుకురికారు. అయితే డఫేదారు అప్రమత్తం అయిపోయి వారిని వెనక్కి పంపించే ప్రయత్నం చేస్తుండగా ఆ గుమస్తా దొర కలగజేసుకుంటూ "ఈ దినం కలెక్టరు దొరవారు మీ కాగితాలు తీసుకోవడం లేదు. సారు వారికి అంత తీరికలేదు మీ వినతులన్నీ ఇవ్వండి. ఆయనకు అందిస్తాను. నాకు ఇచ్చినా ఆయనకు అందినట్లే లెక్క జరూరు పని మీద విజయనగరం వెళుతున్నారు.." అని చెప్పి వచ్చిన వారి నుంచి కాగితాలను అందుకుని వాటిని ఒక వరుసలో పెట్టుకుని తిరిగి లోపలికి వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళిపోయిన అయిదు నిమిషాల తర్వాత కలెక్టరు దొర కూడా బైటికి వచ్చి కారు దగ్గరికి నడిచాడు. అతని వెంట చాలామంది దొరలు అనుసరించారు.

ముందు కారు విజయనగరం వైపు బయలుదేరింది.

మిగిలిన వాహనాలు దానిని అనుసరించాయి.

కలెక్టర్ల ఆధ్వర్యంలో సర్క్యూట్ కమిటీ సిఫార్సులను విజయనగరం సంస్థానానికి తెలియజేయడానికి మొదటిసారి ప్రయత్నాలు జరిగాయి. బ్రిటిష్ అధికారుల తరపున విశాఖ జిల్లా కలెక్టరు ఇతర అధికారులు విజయనగరం కోట వద్దకు రాగానే వారికి సాదరంగా స్వాగతం లభించింది. కోట లోపలినుంచి వచ్చిన భటులు వారిని లోపలికి తోడ్కొని తీసుకుని వెళ్ళారు.

మర్యాదలు లాంఛనంగా పూర్తి చేశారు.

బ్రిటిష్ అధికారులు సంస్థానాలకు వచ్చినప్పుడు రాజులు ప్రత్యేకమైన గౌరవాన్ని ఇచ్చేవారు. సంస్థానాధీశులు తమ సాంప్రదాయాల్లో భాగంగా ఈ మర్యాదని కూడా ఖచ్చితంగా అమలు జరిపేవారు.

దివాన్ సీతారామరాజు ఈ ఏర్పాట్లు చూశారు.

కలెక్టరు కార్యాలయం నుంచి అధికారులు వస్తున్నారని ముందుగా సమాచారం వచ్చింది. ఆ సమాచారం వారికి మంచిదా కాదా. అనుకూలమా వ్యతిరేకమా. అని చూడకుండా వచ్చిన వారు తమకు అతిధులు వారికి మర్యాద ఇవ్వాలి అని ఏ ఏర్పాట్లు చేశారు.

అందరూ ఆశీనులు అయిన తర్వాత చిన విజయరామరాజు దివాణం నుంచి వచ్చి కలెక్టరుగారికి నమస్కారం చేశారు. ప్రతిగా కలెక్టరు దొర ముందుకు వచ్చి చేతులు సాచి దగ్గరికి తీసుకున్నారు. అది ఆంగ్లేయుల సాంప్రదాయమని అక్కడివారు భావించారు.

"తమరు రావడం ఆనందంగా ఉంది. మా మర్యాదలను స్వీకరించండి" అని అభ్యర్ధించారు విజయరామరాజు.

విజయరామరామరాజు సమాధిపై శిలాఫలకాన్ని ఏర్పాటు చేసారు. ఇందులో లిపి కూడా ఆనాడు రాసిన మాదిరిగా ఉంటుంది ఒక శ్లోకం మాత్రం రాసి ఈ శిలాఫలకాన్ని సమాధికి తాపడం చేసారు.




కలెక్టరు చిన్నగా నవ్వి కూర్చున్నాడు. అతనిలో ఒకలాంటి హుందాతనం ఉంది. బ్రిటిష్ సామ్రాజ్యానికి ప్రతినిధిగా అతనికి ఆ హుందాతనం వచ్చిందని అతనిని చూసినవారికి అనిపించింది.

కలెక్టరు కార్యాలయం నుంచి వచ్చిన సిబ్బంది దివాణంలో ఉన్న పరిపాలనా కార్యాలయానికి వెళ్ళి దివాణానికి సంబంధించిన రికార్డులను పరిశీలన చేపట్టారు ఆ కార్యక్రమం సుమారు గంటపాటు కొనసాగింది. ఈలోపు సీతారామరాజ్ పంటల గురించి రాజ్యంలో ఇతర సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకుని వచ్చారు.

కలెక్టరుకి తెలుగు రాదు. చిన విజయరామరాజుకు ఆంగ్లం రాదు. అయినా ఇబ్బంది లేకుండా ఇరువురి మధ్యా రెండు భాషలు తెలిసిన వారు ఉండటం ఇద్దరు వ్యక్తులు వారి మాటలను అనువాదం చేసి ఒకరి నుంచి మరొకరికి చేరవేయడానికి దుబాసీలు ఉండటం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. వీరిద్దరి మధ్య జరిగిన అన్ని సంభాషణల్లోనూ దివాన్ సీతారామరాజు కూడా పాలుపంచుకుని తనకు తోచిన విషయాలను కలెక్టరు ఆఫీసు నుంచి వచ్చిన వారికి తెలియచెప్పాడు.

చివరలో అన్ని కార్యక్రమాలు పూర్తిచేసే సమయంలో కలెక్టరు దొర విజయనగరం సంస్థానాధీశుడు చినవిజయరామరాజుతో "ఈ రోజు నుంచి విజయనగరం సంస్థానంలో సర్క్యూట్ కమిటీ ఇటీవల తయారు చేసిన సిఫార్సులు అమలు చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సిఫార్సులకు సంబంధించిన అన్ని విషయాలు ఈ నివేదికలో పొందు పరిచాం. వీటిని ఆమోదిస్తూ సంతకం చేయండి. మీ దగ్గర ఒక కాపీ ఉంచుకొండి" అన్నాడు నెమ్మదిగా.

కలెక్టరు మాటలను తెలుగులోకి అనువాదం చేసి చెబుతూ దుబాషీ ఆ కాగితాల కట్టను అందజేశారు. కలెక్టరు మాటలు వింటున్నప్పుడు ఆందోళన కలిగింది. అందుకుంటున్నప్పుడు చిన విజయరామరాజు చేయి చిన్నగా వణికింది.

దివాన్ దగ్గరికి వచ్చి "తప్పదు పర్వాలేదు ఏం చేస్తాం? అందరికీ వర్తించేదే" అంటూ సంబంధం లేని మాటలు చెబుతూ సిరాలో ముంచిన కలాన్ని విజయరామరాజుకు అందజేశాడు.

ఆ సిఫార్సులను ఆమోదిస్తున్నామని ఆ రోజు నుంచి వాటికి బద్దుడనై ఉంటానని ఉన్న ఆ నివేదికలపై సంతకాలు చేస్తుండగా చిన విజయరామరాజు చెయ్యి మరోసారి చిన్నగా వణికింది. ఆ విషయాన్ని గమనించిన కలెక్టరు దొర ఓరగా ముసిముసి నవ్వులు నవ్వాడు.

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments